## క్లుప్తంగా

### ఆట స్థలానికి రూ.లక్ష విరాళం



గుడుపల్లె : విరాళమిస్తున్నఎమ్మెల్సీ తల్లి పద్మ

**గుడుపల్లె:** వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ తల్లి పద్మ మంగళవారం బిసానత్తంలో ఇంటింటా పర్యటించారు. గ్రామ సమీపంలో క్రీడా మైదానం కావాలని యువకులు ఆమెను కోరారు. స్పందించిన ఆమె గ్రౌండ్ మరమ్మతులకు, ఆట వస్తువుల కొనుగోలు నిమిత్తం రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, సింగిల్‌విండో చైర్మన్ క్రిష్ణమూర్తి, కో- కన్వీనర్ రామమూర్తి, సర్పంచ్ దేవరాజు, మాజీ సర్పంచ్ చిన్నరత్నం తదితరులు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రం మరమ్మతులకు..**

**కుప్పం రూరల్:** మండలంలోని ఊరునాయుని కొత్తూరులో ఎమ్మెల్సీ భరత్ తల్లి పద్మ పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రం ఉరుస్తోందని గ్రామస్తులు ఆమెకు సమస్యను నివేదించారు. దీనిపై స్పందించిన ఆమె రూ.50వేలతో మరమ్మతులు పూర్తి చేయించారు. ఒక్కసారి భరత్‌ను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఆమె చెప్పారు.

### ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



**గుడుపల్లె:** ప్రకృతి వ్యవసాయ విధానాల్లో పండించిన కూరగాయాలు, వ్యవసాయోత్పత్తులను క్రమం తప్పకుండా ఆహారంగా స్వీకరిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారి డి. వాసు అన్నారు. మంగళవారం మండలంలోని గోకర్లపల్లెలోని ద్రాక్షయణి పండించిన 15 రకాల ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయాధికారులు సురేందర్‌రెడ్డి, మహేష్, యూనిట్ ఇన్‌చార్జ్ మునిక్రిష్ణ, పీబీవాడ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

### అంటు కట్టిన మొక్కలతో అధిక దిగుబడి

**కుప్పం రూరల్:** అంటు కట్టిన మొక్కలతో సాగు వల్ల రెండింతల దిగుబడి సాధించవచ్చని బెంగళూరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ అండ్ రీసెర్చ్ (ఐఐహెచ్‌ఆర్, బెంగళూరు) శాస్త్రవేత్తలు డాక్టర్ టిహెచ్.సింగ్, డాక్టర్ వెంకట రవణప్ప, డాక్టర్ ఎస్ఆర్ ప్రసన్నకుమార్ అన్నారు. మంగళవారం కుప్పం మండలం పెద్దబంగారునత్తం వద్ద ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉద్యానశాఖాధికారి మధుసూదన్‌రెడ్డి, అధికారులు కోటేశ్వరరావు, డింపు ప్రియ, అమృతవల్లి, విస్తరణాధికారి ఔరంగ్, రైతులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**పెద్దపంజాణి:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్ స్టాప్ వద్ద చోటు చేసుకుంది. స్థానికుల కథనం.. పుంగనూరుకు చెందిన విశ్వనాథ్(35) ద్విచక్ర వాహనంలో పలమనేరు వైపు వెళుతూ ఆగివున్న బొలెరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నాడు. దీంతో దవడ, ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. 108లో అతడిని పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు సీఎంసీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

### నియామకం



బాబు

**కుప్పం రూరల్:** మండలంలోని దాసేగౌనూరు పంచాయతీ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా ఆ పంచాయతీకి లోని బైరప్పకొటాలు గ్రామానికి చెందిన సి.బాబును నియమిస్తున్నట్లు ఎమ్మెల్సీ, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని బాబు తెలిపారు.

### ఏనుగులను దారి మళ్లించేందుకు చర్యలు

**పులిచెర్ల(కల్లూరు):** మండలంలోని కమ్మపల్లె పంచాయతీలో వారంగా తిష్ట వేసి పంటలకు నష్టం కలిగిస్తున్న ఏనుగులను దారి మళ్లించేందుకు అటవీశాఖ అధికారులు గ్రామస్తులు కలిసి చర్యలు తీసుకున్నారు.

### మధుమేహ వ్యాధిపై అవగాహన

**పలమనేరు:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు మధుమేహం రావడానికి కారణాలు, దాని బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విపులంగా వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం, అధ్యాపకులు పాల్గొన్నారు.

### మద్యం దుకాణాల తనిఖీ

**పులిచెర్ల(కల్లూరు):** మండలంలోని కల్లూరు, పులిచెర్లలోని మద్యం దుకాణాలను మంగళవారం ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ శాస్త్రి తనిఖీ చేశారు. స్టాక్, రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీకే మద్యం అమ్మాలన్నారు. సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేసినా చర్యలు తప్పవన్నారు.

# జగనన్న మేలు అందరికీ చెప్పండి

- చేసిన మంచిని చెప్పి తీర్పు కోరుదాం
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



పలమనేరు : జగనన్న పాలనపై ప్రజల అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

**పెద్దపంజాణి/పలమనేరు:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ఇళ్ల ముంగిటకే అందిస్తున్నారని ఎమ్మెల్యే వెంకటేగౌడ పునరుద్ఘాటించారు. మంగళవారం పెద్దపంజాణి మండలంలోని బట్టందొడ్డి సచివాలయ పరిధిలోని గ్రామాలలో, పలమనేరు మున్సిపాలిటీలోని కొత్తపేట సచివాలయ పరిధిలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే వెంకటేగౌడ 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు.పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో బట్టందొడ్డి సచివాలయానికి వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం రూ:31.61 కోట్లు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమని సగర్వంగా చెప్పుకునేలా జగనన్న పాలన అందించారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాల కుట్రలు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరినాథ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు శంకరప్ప, సచివాలయాల కన్వీనర్ పృథ్వి, నాయకులు రాజారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శంకర్ రెడ్డి, క్రిష్ణప్ప, పలమనేరు పట్టణ కన్వీనర్ జాఫర్, నాయకులు మండీ సుధా, మురళీకృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పలమనేరు రూరల్ మండలంలో....**

మండలంలోని జరావారిపల్లెలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ పంచాయతీలో ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, జెడ్పీటీసీ మల్లిక ప్రజలకు వివరించారు. అనంతరం ఇంటిటికెళ్లి జగనన్న పాలనపై సర్వే చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చెంగారెడ్డి, రాజారెడ్డి, తిరుమల, వినాయకం తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న అవసరం ఎంతో ఉంది**

**పుంగనూరు:** రాష్ట్రాభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఎంతో ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ జగనన్నను ఆశీర్వదించాలని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చదళ్లలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ చెంగారెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డితో కలిసి నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేశారు. సర్పంచ్ గౌరమ్మ, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నాయకులు జయరామిరెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, విజయభాస్కర్‌రెడ్డి, బాలచంద్రారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చౌడేపల్లె:** జగనన్న పాలనలో చేసిన అభివృద్ధి, ప్రజలకు కలిగిన లబ్ధి గురించి ప్రతి ఇంటికీ వెళ్లి చాటి చెప్పాలని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం చారాల సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ పార్టీ ముఖ్యనేతలతో కలిసి నిర్వహించారు. గ్రామంలో ప్రగతి బోర్డును, మా నమ్మకం జగన్ బుక్‌లెట్‌ను, పార్టీజెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్‌భరత్, సర్పంచులు విజయకుమారి, ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు వెంకటరమణ, మాజీ సర్పంచ్ గోవిందు, మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

**సోమల:** ప్రజలను ఆదుకున్నది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. మండలంలోని ఇరికిపెంటలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' నిర్వహించారు. పెద్దిరెడ్డి మాట్లాడారు. గ్రామ కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, ఎంపీటీసీ సభ్యులు వేముల హరినాథ, సర్పంచ్ రెడ్డెప్ప, అబ్జర్వర్లు పీఎల్ ఆర్ రాజారెడ్డి, మొగిళప్పగారి శ్రీనివాసులు, పార్టీ జిల్లా కార్యదర్శి రవీంద్రరెడ్డి, సీనియర్ నేతలు బెంగళూరు రమణ, సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

**సదుం:** కలకటవారిపల్లెలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప మాట్లాడారు. సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్ రెడ్డి, సర్పంచ్ వరలక్ష్మి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రమేష్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, బోయకొండ ఆలయ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : నాయకులతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ

**పులిచెర్ల(కల్లూరు):** సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా మరోసారి జగనన్నను, వైఎస్సార్ సీపీని ప్రజలు ఆశీర్వదించాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కల్లూరు-1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఎంపీపీతోపాటు పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి మాట్లాడారు. కల్లూరు సచివాలయంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలు పొందిన లబ్ధి గురించి వివరించారు. జేసీఎస్ కన్వీనర్ ముర్తుజాషా, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరెడ్డి, స్థానిక సర్పంచ్ షుకూర్, ఎంపీటీసీ రెడ్డి అహమ్మద్, వైస్ ఎంపీపీ రాశిప్రసాద్, నాయకులు షౌకత్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచెర్ల:** బండకిందపల్లె గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి మాట్లాడారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీకన్వీనర్ ఇబ్రహీంఖాన్, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఎంపీటీసీ లక్ష్మి, సర్పంచ్ అన్సర్‌బాషా, వాటర్‌షెడ్ కమిటీ చైర్మన్ హరికృష్ణారెడ్డి, నాయకులు కమలాకర్ రెడ్డి, ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లె:** మండలంలోని గంగినాయనపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప మాట్లాడారు. కొత్తయిండ్లులో పార్టీ జెండాను ఎగురవేశారు. గంగినాయనపల్లె సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, సర్పంచులు రేణుక, వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



సోమల: ఇరికిపెంటలో జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి



పలమనేరు: జరావారిపల్లెలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కన్వీనర్ బాలాజీ నాయుడు



బైరెడ్డిపల్లె: మాట్లాడుతున్న ఎంపీపీ



సదుం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు







చౌడేపల్లె : చారాల ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, కల్లూరులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, పార్టీ మండల కన్వీనర్, రొంపిచెర్ల: బండకిందపల్లె సచివాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ



పుంగనూరు: చదళ్లలో పార్టీ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ

## పకడ్బందీగా ఓటర్ల జాబితా సవరణ : ఆర్డీఓ

**బైరెడ్డిపల్లె:** ఓటర్ల జాబితాలో సవరణలు, మార్పులు-చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు మొదలైనవి తప్పిదాలకు తావివ్వకుండా పకడ్బందీగా చేయాలని ఆర్డీఓ మనోజ్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల బీఎల్‌ఓలు, సచివాలయ కార్యదర్శులు, వీఆర్ఓలకు ఓటర్ల జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్లు కుమారస్వామి, చిట్టిబాబు పాల్గొన్నారు.

**సమగ్ర సర్వే చేయండి : ఆర్డీఓ**

**పలమనేరు:** నియోజకవర్గంలో ఒకే ఇంట్లో పదికి మించి ఓటర్లున్న ఇళ్లకు సంబంధించి సమగ్రంగా సర్వే చేయాలని పలమనేరు ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన బీఎల్‌ఓలకు సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పలమనేరు : మాట్లాడుతున్న ఆర్డీఓ మనోజ్‌కుమార్ రెడ్డి

## ఆకట్టుకున్న పేయ దూడల ప్రదర్శన

**సోమల:** స్థానిక బంగారు తిరుత్తణి వద్ద పశు సంవర్ధకశాఖ వారు ఏర్పాటు చేసిన పేయ దూడల ప్రదర్శనను మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అమాస మోహన్ ప్రారంభించారు. జిల్లా సంయుక్త సంచాలకులు ప్రభాకర్ మాట్లాడారు. కృత్రిమ గర్భధారణ పద్ధతిలో జిల్లాలోనే సోమల మండలంలో అత్యధిక సంఖ్యలో 26 పేయ దూడలు జన్మించి మండల మొదటి స్థానంలో నిలిచినట్టు తెలిపారు. జిల్లా అధికారులు బాలసుబ్రమణ్యం, ఆరీఫ్, సోమల సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు, పశు వైద్యాధికారి చందనప్రియ, వైఎస్సార్ సీపీ నేత రమణ పాల్గొన్నారు.



పేయ దూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న అమాస మోహన్

## బాలలకు బంగారు భవిష్యత్తు

-చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప



గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

**పుంగనూరు:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాలబాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోందని చిత్తూరు ఎంపీ ఎన్.రెడ్డెప్ప అన్నారు. మంగళవారం బాలల దినోత్సవం పురస్కరించుకుని స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులతో ఆయన ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. అలాగే నాగపాళ్యంలోని లీనార్డ్ పాఠశాలలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ, విద్యార్థులు ఒక లక్ష్యం నిర్దేశించుకుని దాని సాధన కోసం కృషి చేయాలన్నారు.స్థానిక మున్సిపల్ హైస్కూల్‌లో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకం కింద కళ్లద్దాలను పంపిణీ చేశారు. అలాగే స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి పాఠశాలలో డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. న్యాయవాది వీరమోహన్‌రెడ్డి, వెంకటపతి, వైఎస్సార్ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, ఎస్ఐ సుకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సదుం:** స్థానిక జెడ్పీ హైస్కూల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ధరణీధర్, సుజిత్ కుమార్, నరేంద్రరెడ్డిని అభినందించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం సుబ్రమణ్యం, సర్పంచ్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.



పుంగనూరు : కళ్లద్దాలు అందుకున్న విద్యార్థినులు

**పులిచెర్ల(కల్లూరు):** కల్లూరుహైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.హెచ్ఎం శ్రీవాణి, వెంకటసిద్ధులు, విమలా విక్టోరియా, స్నేహమాలిని, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**రొంపిచెర్ల:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో ఇందిర మాట్లాడారు. పిల్లలు వివిధ దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఘనంగా బాలల దినోత్సవం**

**పలమనేరు:** నేటి బాలలే రేపటి తరానికి పునాదులని పలమనేరు ఎంఈఓ బాలసుందరం పేర్కొన్నారు. పలమనేరుతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎమ్మార్సీలో జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడారు. అలాగే స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. జెరోడా కంపెనీ ప్రతినిధులు దివ్యాంగ పిల్లలకు అవసరమైన పరికరాలను ఉచితంగా అందజేశారు. కొలమాసనపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో రత్నా బయోటెక్ అధినేత రత్నారెడ్డి, గంగిరెడ్డి దంపతులు మాట్లాడారు. పిల్లలకు వివిధ పోటీలను నిర్వహించి రూ.15వేల విలువ జేసే బహుమతులను అందజేశారు.

**పెద్దపంజాణి:** నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి హెచ్ఎం బాబురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, అంజప్ప, రాజేష్, బాబు, గంగాధర్, మాధవన్ పాల్గొన్నారు.

**బైరెడ్డిపల్లె:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంఈఓ సాయిలీల మాట్లాడారు. విద్యార్థులకు ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వి.కోట:** మండలంలోని పలు పాఠశాలలు, గ్రామ సచివాలయాల్లోనూ బాలల దినోత్సవం నిర్వహించారు. స్థానిక ప్రధాన సచివాలయంలో సర్పంచ్ పీఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈఓ యాదవపతి, వార్డు మెంబర్ కుమార్‌రాజా, సచివాలయ ఉద్యోగులు , పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**రొంపిచెర్ల:** స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా మంగళవారం సన్మానించారు. ఉపాధ్యాయులు లోకనాథరెడ్డి, కృష్ణయ్య విధి నిర్వహణలో అందించిన సేవలకు గుర్తింపుగా వైఎస్సార్ కడప జెడ్పీ కార్యాలయంలో గత నెల 15న ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో వారిని సహచర ఉపాధ్యాయులు బాలల దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వారి సేవలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిలక్ష్మి, రంగయ్య, శ్రీనివాసులురెడ్డి, అమరనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు తప్పనిసరి

**వి.కోట :** బంగారు, వెండి దుకాణదారులు తమ దుకాణాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ లింగప్ప కోరారు. మంగళవారం ఆయన పట్టణంలోని మార్వాడీలతో సమావేశమమై మాట్లాడారు.

## 'మా నమ్మకం నువ్వే జగన్' బోర్డు ఆవిష్కరణ



బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు


**శాంతిపురం:** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఎంకె పురం పంచాయతీకి అందిన సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో 'మా నమ్మకం నువ్వే జగన్' బోర్డును ఎమ్మెల్సీ భరత్ తన సతీమణి దుర్గతో కలిసి ఆవిష్కరించారు. మంగళవారం స్థానిక పంచాయతీ సచివాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల ద్వారా ఎంకె పురం ప్రజల ఖాతాలకు నేరుగా రూ.8,26,89,759 జమ అయ్యాయని, పరోక్షంగా మరో రూ. 2,79,90,035 అందాయని బోర్డులో వివరించారు. దీనికి అదనంగా మరో రూ 1,78,50,000లతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్టు స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, సర్పంచ్ మోహన్, ఎంపీటీసీ లోకనాథరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అధికారులను బెదిరించడం టీడీపీ నేతలకు తగదు

**శాంతిపురం:** తమ భూ కబ్జాలను అడ్డుకుంటున్నారనే అక్కసుతో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను బెదిరించడం, కించపరచేలా మాట్లాడటం తగదని వైఎస్ఆర్ సీపీ నాయకులు హితవు పలికారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి విలేరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కోనేరుకుప్పం రెవెన్యూలోని సర్వే నెంబర్ 89/2లో ఉన్న 3.87 ఎకరాల వాగు పోరంబోకు భూమిని స్థానిక టీడీపీ నాయకుడి కుటుంబం కబ్జా చేసిందని కోదండరెడ్డి చెప్పారు. దీనిపై స్థానిక సర్పంచ్ ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి అది వాగు పోరంబోకు భూమిగా తేల్చారని, అలాగే అది ప్రభుత్వ భూమి అని హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేశారన్నారు. కానీ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు అది పట్టాభూమిగా పేర్కొంటూ అధికారులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. దండపాణి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ తనపై చేసిన భూ కబ్జా ఆరోపణలను ఖండించారు. తాను ఎక్కడైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్టు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు నిరూపిస్తే తన తండ్రి నుంచి సంక్రమించిన దాదాపు 5 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చేస్తానని సవాలు చేశారు. సమావేశంలో కోనేరుకుప్పం సర్పంచ్ రామకృష్ణారెడ్డి, కొలమడుగు ఎంపీటీసీ దేవేంద్రప్ప, నాయకులు శ్రీరాములు, వరదరాజు, రమణప్ప, మంజునాథరెడ్డి, రామ్మూర్తి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి స్పందన


**వి.కోట:** వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు జన్మదినం పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన అభిమానులు 34 యూనిట్లు రక్తదానం చేశారని సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయనకు ఎమ్మెల్యే వెంకటేగౌడతోపాటు పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాగరాజు అభిమానులు పట్టణంలో నాగరాజుకు ప్రత్యేకంగా హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. ఆ తర్వాత భారీ ఎత్తున అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్ప, పార్టీ మండల కన్వీనర్ బాలగురునాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న నాగరాజు అభిమానులు

## ఆర్టీసీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

**సదుం:** ఆర్టీసీ డ్రైవర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం..అన్నమయ్య జిల్లా కలికిరి మండలం నల్లగుట్టకు చెందిన రవి(52) పీలేరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పనిచేస్తున్నాడు గత సోమవారం డ్యూటీ నిమిత్తం ఉదయం 9 గంటలకు ఇంటి నుంచి బయలుదేరాడు. కొంతసేపటికి అతడి భార్య రెడ్డెమ్మ ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. అతడు డ్యూటీకి వెళ్లలేదని డిపోకు వెళ్లి తెలుసుకుంది. పీలేరు, కలికిరి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో పీలేరు-కలికిరి మార్గంలో స్పెషల్ ఇంజన్ వెళ్తూ మండలంలోని మద్రిమాకులపల్లె సమీపంలో రైల్వే పట్టాలపై మృతదేహం ఉన్నట్టు గుర్తించి, కలికిరి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇచ్చారు. వారు కదిరి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం ఇవ్వడంతో రైల్వే పోలీసుల సాయంతో మంగళవారం మృతదేహాన్ని గుర్తించారు. సంఘటన సమీపంలో లభించిన ద్విచక్రవాహనం ద్వారా మృతుని ఆచూకీ గుర్తించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అతని మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ భార్య రెడ్డెమ్మ ఫిర్యాదు చేసింది.



రవి(ఫైల్)

## గ్రంథాలయాలతో జ్ఞాన సముపార్జన

**చౌడేపల్లె/వీ.కోట:** గ్రంథాలయాలు మన చరిత్ర తెలుసుకోవడానికి, జ్ఞాన సముపార్జనకు దోహదం చేస్తాయని చౌడేపల్లె ఎంపీపీ రామమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అలాగే వీ.కోట గ్రంథాలయంలో మహ్మద్ వహాబ్ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. చౌడేపల్లె సర్పంచ్ వరుణ్ భరత్, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, పలువురు ఉపాధ్యాయులు గ్రంథాలయాధికారి సోమశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

**విజేతలకు ప్రశంసా ప్రతాలు**

**కుప్పం:** స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలలో విజేతలకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు రంగయ్య, నళినీ కుమార్, గ్రంథాలయాధికారిణి శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.